# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 26 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 03 | పేజీలు 08 | వెల : 6/-


# రూ.2,91,159 కోట్లు




- కాంగ్రెస్ హయాంలో ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్
- అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- బడ్జెట్ కేటాయింపుల్లో మారిన ప్రాధాన్యాలు
- తొలిసారి సభకు హాజరైన ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

**ఆరు గ్యారంటీలకు నిధులు (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| రుణమాఫీ | 26,000 |
| రైతు భరోసా | 15,075 |
| చేయూత | 14,861 |
| ఇందిరమ్మ ఇండ్లు | 7,740 |
| మహిళల ఉచిత ప్రయాణం | 4,084 |
| గృహజ్యోతి (ఫ్రీ కరెంట్) | 2,418 |
| రైతు కూలీలకు రైతుభరోసా | 1,200 |
| రాజీవ్ ఆరోగ్యశ్రీ | 1,065 |
| వంటగ్యాస్ సబ్సిడీ | 723 |


రాష్ట్ర బడ్జెట్‌ను రూ.2,91,159 కోట్లుగా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దీనిలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లు కాగా, పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయాన్ని రూ.35,208.44 కోట్లని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు లేకున్నా, కేంద్ర పన్నుల్లో వాటాగా రూ.26,216.28 కోట్లు వస్తుందనీ, గ్రాంట్ల రూపంలో 21,636.15 కోట్లు వస్తాయని అంచనా వేశారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అవసరాల కోసం రూ.57,112 కోట్లు అప్పులు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర శాసనసభలో గురువారం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. శాసనమండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రస్తుత ఏడాదిలో ఆర్థిక లోటును రూ.49,255.41 కోట్లుగా అంచనా వేశారు. దానిలో ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా బడ్జెట్‌లో చూపారు. మొత్తంగా ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.297.42 కోట్లు ఆదాయ మిగులు ఉంటుందని లెక్కించారు. ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతూ పదేండ్ల బీఆర్ఎస్ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ ప్రారంభంలోనే పోరాడి, త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేండ్లలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా వెనుకబడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి అప్పు రూ.75,577 కోట్లు ఉండగా, 2023 డిసెంబర్ నాటికి ఈ అప్పు రూ.6,71,757 కోట్లకు పెరిగిందని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల సమస్యలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని తెలిపారు. నిధుల వ్యయానికి రాష్ట్ర పురోగతికి ఏమాత్రం పొంతన లేదని విమర్శించారు.





కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.35,118 కోట్లు అప్పు చేసిందని ఆర్థికమంత్రి తెలిపారు. అయితే గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీలు కలిపి రూ.42,892 కోట్లు చెల్లింపులు చేశామని వివరించారు. అంటే తాము తీసుకున్న రుణాల కంటే రూ.7,774 కోట్లు అధికంగా పాత రుణాలు చెల్లించాల్సి వచ్చిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వృద్ధి రేటు 7.6 శాతం ఉంటే, తెలంగాణ రాష్ట్ర వృద్ధి రేటు 7.4 శాతం మాత్రమే. పెరిగిన అప్పులు, ఖర్చుల వల్ల వృద్ధి రేటు తగ్గింది. దీన్ని గాడిలో పెట్టాలంటే కఠోర ఆర్థిక సంస్కరణలు

మిగతా 7లో..




## బీజేపీ చెబితేనే
# సభకు కేసీఆర్..

- హడావుడిగా వచ్చి.. అంతే హడావుడిగా వెళ్లిపోయారు
- కేంద్ర బడ్జెట్‌పై చర్చలో మాజీ సీఎం ఎందుకు పాల్గొనలేదు..?: విలేకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనంటూ వ్యాఖ్య
- సంస్కరణలు తీసుకొస్తాం : శ్రీధర్‌బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇప్పటి వరకూ అసెంబ్లీకి రాని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్.. ఇప్పుడు బీజేపీ చెబితేనే వచ్చారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై సభలో చర్చ జరిగినప్పుడు కూడా ఆయన అసెంబ్లీకి హాజరు కాలేదని గుర్తు చేశారు. ఆ చర్చలో కేసీఆర్ పాల్గొని, ప్రభుత్వానికి సూచనలు, సలహాలనిస్తే బావుండేదని వ్యాఖ్యానించారు. మోడీ సర్కార్ తెలంగాణపై వివక్ష చూపటాన్ని నిరసిస్తూ తాము తీర్మానం చేసిన దరిమిలా 'అక్కడేదో జరిగేట్టుంది, మీరు అర్జెంటుగా సభకు వెళ్లండంటూ బీజేపీ సూచించింది కాబోలు.. అందుకే కేసీఆర్ సభకు వచ్చార ని ఎద్దేవా

మిగతా 7లో..

## విఫల సర్కారును
# చీల్చి చెండాడుతం

- బడ్జెట్ అంతా గ్యాస్, ట్రాష్: కేసీఆర్
- రాష్ట్ర బడ్జెట్‌లో రైతుభరోసా ప్రస్తావనేది?
- విధానమంటూ లేని కాంగ్రెస్ ప్రభుత్వమిది
- దళిత సమాజం పట్ల వారిది ఫ్యూడల్ పాలసీ
- నిధులివ్వక అట్టడుగు వర్గాల గొంతుకోశారు
- ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తేటతెల్లం
- బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. గురువారం అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చేసిన బడ్జెట్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ మాట్లాడారు. 'ఇది పేదల బడ్జెట్ కాదు.. రైతుల బడ్జెట్ కాదు. గ్యాస్, ట్రాష్ తప్ప.. వ్యవసాయ పాలసీ ఏమిటి? పారిశ్రామిక పాలసీ ఏమిటి? ఐటీ పాలసీ ఏమిటి? ఇంకా ఇతర అనేక పాలసీలు.. పేద వర్గాలకు సంబంధించిన పాలసీ ఏమిటి? అనే ఏ ఒక దానిపైనా స్పష్టత లేదని ఫైరయ్యారు. 'ఈ పనిని మేం ఇలా సాధిస్తాం.. మా గోల్స్, టార్గెట్స్ ఇవి అనే పద్ధతి కానీ,

మిగతా 7లో..

## ప్రజలకు ఇచ్చిన హామీల కొరకు బడ్జెట్లో కేటాయింపులు జరగలేదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిధులను కేటాయించటంలో వివక్షత పాటించిందని ప్రధానంగా వితంతువులకు,వికలాంగులకు వృద్ధులకు ఉంచుతామన్న పెన్షన్కు కేటాయింపులు జరగలేదని, అదే విధంగా మహిళలకు నెలకు రూ.2500లు అందజేస్తామని చెప్పిన హామీకి కౌలు రైతులకు ఇస్తామన్నా హామీని అమలు జరపటంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులకు వేతనాలను పెంచటానికి గాని లేదా ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఈ బడ్జెట్లో ఏ రకమైన నిధులు లేవని, అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన హామీ అమలు జరపటం హర్షించదగ్గ పరిణామం అని, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని కూడా తెరిపించాలని, అందుకు తగిన నిధులను కేటాయించాలని,జిల్లాలో పసుపు శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయటానికి నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామీణ ప్రాంతాలలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాం



టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ -నారాయణపురం

గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పలు రకాల పొదుపు సేవింగ్స్ పథకాలు,ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టినదని వీటిని ప్రజలు ఉపయోగించుకొని లబ్ది పొందాలని నల్గొండ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. రమేష్ కోరారు.గురువారం నారాయణపురం మండలంలోని నిర్వహించిన పోస్టల్ కమ్యూనిటీ అభివృద్ధి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అత్యంత వడ్డీ రేట్ల తో మరియు అధిక లాభాలతో కూడిన పోస్టాఫీసు పొదుపు పథకాలు, మరియు ఇన్సూరెన్స్ పథకాలు ప్రధానంగా వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు, హమాలీ వర్కర్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, ప్రతి ఒక్కరూ ఈ పథకాలను ఉపయోగించుకొని లబ్ధి పొంద వచ్చని మరియు ఈ పథకాలను సద్వినియోగ పరచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎంపీటీసీ గడ్డం రాములమ్మ, మండల వ్యవసాయ అధికారిని జంజర్ల ఉమా రాణి, అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ అధికారి కకునూరి అరుణ కుమారి గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర కృష్ణ, కారోబార్ లోడే యాదయ్య, నారాయణపురం సబ్ పోస్ట్ మాస్టర్ వడ్డేపల్లి వెంకటేశం,

## పిబిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో కొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటుప్రతినిధులుసంగమేశ్వర్, రమేష్,సాయిలు,సాయి,తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి చిన్న చూపు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి చిన్న చూపు చూడటం సిగ్గుచేటు అని, రాష్ట్ర బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి అఖిల భారత విద్యార్థి సంఘం(ఏఐఎస్ఎఫ్)రాష్ట్ర నాయ కుడు అల్లి సాగర్ యాదవ్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ,రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశాెట్టిన 2,91,191 కోట్ల బడ్జెట్లో విద్య రంగానికి కేవలం 7.3 శాతం (21,292 కోట్లు) నిధులు కేటాయించడం సరికాదని, వెంటనే రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి, 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బాన్సువాడలో జోరుగా కురుస్తున్న వర్షం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంతోపాటు మండలంలో రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు నీటి గుంటలు నిండుకుండలా మారాయి. పలుచోట్ల చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఉదయం నుండి వర్షం జోరుగా కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## జెడ్‌పిహెచ్‌ఎస్ చిన్నగూడూరులో ఘనంగా బదిలీ వీడ్కోలు సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



జడ్పీహెచ్ఎస్ చిన్న గూడూరు పాఠశాలలో సుదీర్ఘ కాలం విధులను నిర్వర్తించిన మ్యాథమెటిక్స్ బోధించిన బండ శ్రీనివాస్ రెడ్డి,బయో సైన్స్ బోధించిన రేణుకాదేవి,తెలుగు బోధించిన కొలిపాక శ్రీనివాస్, ప్రమోషన్ పొంది బదిలీ అయినా పి.డి పుష్పలీల,హిందీ బోధించిన ఎస్.సోనీ,తెలుగు బోధించిన ఆర్.సతీష్ కుమార్ లు బదిలీ అయిన సందర్భంగా "బదిలీ వీడ్కోలు సన్మానం"పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పూలను వెదజల్లుతూ స్వాగతం పలికారు. పూల మాలు,శాలువాలతో జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క రవికుమార్ మాట్లాడుతూ కర్తవ్యం విధి నిర్వాహణలో విధులను నిబద్ధతతో నిర్వర్తించిన ఆ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. వారందరూ మంచితనంతో ముక్కుసూటిగా పోయే తత్వం, మనసులో ఏది అనుకుంటే అది చేసేటటువంటి సుగుణం కలవారని వారి సేవలు మరువలేనివని అమోహమైనవని కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఆ ఆరుగురితో ఉన్న అనుబంధాన్ని ఉపాధ్యాయులు ఎం.ఏ రెహమాన్, సుగుణాకర్, నాగేశ్వరరావు, సతీష్ రెడ్డి, రఘుపతి, నాగుర్ మీరా,శ్రీలతలు గుర్తు చేసుకున్నారు. బదిలీ అయిన గురువులతో ఉన్న అనుబంధాన్ని విద్యార్థులు గుర్తు చేసుకుని బాధపడి,కన్నీటి పర్యంత మయ్యారు.ఈ పాఠశాలలో బోధనను కొన సాగించాలని ప్రాధేయ పడ్డారు. అటు పిమ్మట ప్రమోషన్ పై వచ్చిన నూతన ఉపాధ్యాయులు.అబ్దుల్లా, వెంకట్రామ నరసయ్య, విమలాదేవి, జె.వెంకన్న, జె.నాగేశ్వర్, సుల్తానా షమీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు తార గారు మరియు తదితరులు స్వాగతం పలికారు.బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు పాఠశాలకు 15 వేయిల విలువ కలిగిన కూర్చిలను బహూకరించారు. అలాగే రేణుకాదేవి మేడం వివిధ సైంటిస్టులకు సంబంధించిన ఫొటోస్ బహూకరించారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట ఇది రైతుల బడ్జెట్ ఐలయ్య యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024. -25 రాష్ట్ర బడ్జెట్ ప్రజాపాలనకు నిదర్శనం.ప్రజారంజక బడ్జెట్. రు.2,91,159 కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమం తో పాటు అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. వ్యవసాయానికి మరియు అనుబంధ రంగాలకు లక్ష కోట్ల వరకు నిధులు కేటాయించి రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకుంది. పంట రుణాల మాఫీ రైతు భరోసా రైతు బీమా పశువర్ధ శాఖకు హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇచ్చిన రైతు బడ్జెట్ .గత ప్రభుత్వం కంటే విద్యారంగానికి 30% పైగా నిధులు కేటాయింపు శుభ పరిణామం. ప్రజా ఆరోగ్యం. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బలహీన వర్గాల సంక్షేమం కోసం.ఆరు గ్యారెంటీల హమిల అమలు కోసం బడ్జెట్‌లో స్పష్ట తనిచ్చింది. (జక్కలి ఐలయ్య యాదవ్) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## బోగస్ ఐటీ రిటర్న్స్ దాఖలు పై జాగ్రత్తలు వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులు ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు బోగస్ ఐటీ రిటర్న్స్ పై జాగ్రత్త వహించాలని ఐటీ అధికారి ఏ సూర్య భగవాన్, మంచిర్యాల ఐటీ కార్యాలయ సూపరింటెండెంట్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి లు సూచించారు.ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అధ్యక్షతన గురువారం ఇన్కమ్ ట్యాక్స్ పై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ అధికారులు మాట్లాడుతూ, ఇన్కమ్ టాక్స్ బోగస్ క్లెయిమ్స్ గురించి ఏరియాలో సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం ఆసిఫ్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిబిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిబిఆర్ యువ సైన్యం సభ్యులు




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ పి బి ఆర్ యువ సైన్యం ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తోపాటు పి.బి.ఆర్ యువ సైన్యం ప్రతినిధులు సయ్యద్ ఇలియాస్ అలీ, పెయింటర్ ఇందూరి శ్రీనివాస్ ,తదితరులు, పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రైతు బీమా వర్తించని వారు దరఖాస్తు చేసుకోవాలని నస్రుల్లాబాద్ మండల వ్యవసాయ అధికారి నరేంద్ర గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు .కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు పూర్తి వివరాలతో ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రైతు బీమాలో నామిని పేరు మార్పు కోసం ఈ నెల 30 వరకు అవకాశం ఉందన్నారు. పూర్తి వివరాలకు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సదా అవకాశాన్ని అర్హత కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బట్టి మాటలన్నీ వట్టి మాటలే

### కేంద్రాన్ని బద్నాం చేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ తీర్మానం వెనుక మతలబ్ తేటతెల్లమ్ అయింది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నామ్ చేస్తూ నిన్న అసెంబ్లీలో పెట్టిన తీర్మానం వెనుక ఉన్న మతలబ్ ఏంటో తెలంగాణ ప్రజలకు ఈ రోజు తేటతెల్లం అయ్యిందని, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీల నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ చేసిన కుట్రలో భాగమే నేడు ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిదర్శనం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమి ఇచ్చిందని, నిన్న అసెంబ్లీ చర్చ పెట్టిన కాంగ్రెస్ సర్కార్ చిన్న ఉదాహరణగా ఎఫ్ సి ఐ కింద కేవలం మూడు నెలలకు 3,561 కోట్ల నిధులు ఇస్తే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి కేవలం 3,836 కోట్లు మాత్రమే ప్రవేశ పెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మర్చిందంటు మల్లి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పులపైనే ఆధారపడాల్సి వస్తుందని కేవలం ఒక సంవత్సరానికె దాదాపు 70 వేల కోట్ల అప్పునకు ప్రతిపాదించడం జరిగిందని, తెలంగాణాలో ఇండ్లు లేని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న వారికీ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళల్లో కారం కొట్టిందని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో 10 ఏళ్ళు మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మల్లి మోసం చేస్తుందని మండిపడ్డారు. స్థలం ఉన్నవారికి 5లక్షలు ఎస్సీ, ఎస్టీ లకు 6లక్షలు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని దానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎటువంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచ చేయాలి అని డిమాండ్ చేసారు. తెలంగాణ నిరుద్యోగ యువతను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ కోసం అసువులు బాసిన అమరుల కుటుంబాలకు అన్యాయం చేసిందని వారి కుటుంబంలో ఇంటికో ఉద్యోగం అన్నారు. గౌరవ వేతనం రూ.25 వేలు అన్ని ఉత్త మాటలుగా మిగిలాయాన్నారు. నిరుగ్యోగులకు రూ.4000లు భృతి ఊసే లేదని, మహిళలకు ఇస్తానన్న 2500 పై ఎటువంటి స్పష్టత లేదని, చేయూత కింద మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ రూ.4000లు పెంచుతామన్న రేవంత్ సర్కార్ గప్పాలు కొట్టి ఇప్పుడు దానికి నిధులు కేటాయించకపోవడం పై మండిపడ్డారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం అన్నారు కానీ దానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని, యాభైరెండు శాతం ఉన్న బిసిలకు 9 వేల కోట్లు ప్రకటించి అన్యాయం చేసిందన్నారు.

## బ్రాహ్మణ సేవా సమాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ బ్రాహ్మణ సేవా సమాజ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎలక్షన్ అధికారి గణేష్ కులకర్ణి తెలిపారు. గురువారం పట్టణంలోని బ్రాహ్మణ గల్లీలో బ్రాహ్మణ సేవా సమాజ్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ప్రవీణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా ఉమానంద్ వైద్య, కోశాధికారిగా అయినంపూడి చక్రవర్తి, గౌరవ అధ్యక్షులుగా వినోద్ పట్వారి, ఉపాధ్యక్షులుగా యోగి రాజ్ వైద్య, విజయ్ కుమార్ కులకర్ణి, సహాయ కార్యదర్శులుగా రాజు కులకర్ణి, మహేష్ జోషి, భాస్కరాచార్య సంతోష్, కార్యవర్గ సభ్యులు, అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ రావు కులకర్ణి, మహిళా అధ్యక్షురాలుగా మనిషా మనోజ్ వైద్య, ఆర్గనైజర్, కల్చరల్ సెక్రటరీస్ రాజశ్రీ భాస్కరాచార్య, జ్యోష్న పాఠక్, యమునా భాస్కరాచార్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గణేష్ కులకర్ణి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యావర్గాన్ని అభినందిస్తూ ఆయన చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.





# ధ్రువీకరణ పత్రాలు అడిగితే సెక్రెటరీ కేసులు చేస్తానంటూ బెదిరింపులు

**మేకల విజయ్..**

**ప్రెస్ మీట్ లో బాధిత యువకుని వెల్లడి..**

**సొంత ఇంటి ధ్రువపత్రాలు ఇవ్వడం లేదంటూ ఆరోపణ..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తన సొంత ఇంటికి సంబందించిన వాల్యుయేషన్ దృవీకరణ పత్రం,తాను చెల్లించిన ఇంటి పన్నుకు సంబందించిన రసీదు అడిగితే ఇవ్వకుండా తనపై పోలీసు కేసు పెడతానంటూ జాన్కంపేట్ గ్రామ జిపి సెక్రటరీ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన మేకల విజయ్ ఆరోపించారు.ఎడపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తన తండ్రి విఠల్ 1996లో గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి నుండి ఇంటిని కొనుగోలు చేశారని, అనంతరం తన తండ్రి తన అక్క స్రవంతి పేర గ్రామ పంచాయతీలో మార్చారని తెలిపారు. తన అక్క పేర వున్న 10-69 నంబర్ గల ఇంటిని 2010లో తనకు తన కుటుంబ సబ్యులకు తెలియకుండా తన చిన్నామ్మ కొడుకు రఘుపతి కృష్ణకుమార్ తన భార్య బోయి పుష్ప పేర ఎలాంటి ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలు లేకుండానే అప్పటి కార్యదర్శులు కుమ్మక్కై ఇంటిని మార్చారని తెలిపారు.ఈ విషయం తెలిసి తాను 2023 మే నెలలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా జిల్లా పంచాయతీ అధికారి ఈఅంశంపై పూర్తి విచారణ జరిపారని, విచారణ అనంతరం పంచాయతీ అధికారులు తన అక్క స్రవంతి పేర గ్రామ పంచాయతీలో ఇంటి వివరాలు నమోదు చేశారని తెలిపారు. తన అక్క స్రవంతి తన పేర వున్న ఇంటిని, 2023 నవంబర్ లో తన పేర రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని తెలిపారు. రిజిస్ట్రేషన్ పేపర్ల ఆధారంగా తాను ఇంటిని ఆన్లైన్ ద్వారా మ్యూటేషన్ కూడా చేయించుకున్నానని తెలిపారు. ఆన్లైన్ లో కూడా తన పేర మార్పిడి జరిగిందని తెలిపారు.తన పేరు మారిన ఇంటికి సంబందించిన ఇంటిపన్నును కూడా తాను ఆన్లైన్ లో చెల్లించానని తెలిపారు. ఇటీవల ఇంటి పన్నుకు సంబందించిన రశీదును, ఇంటి వాల్యూయేషన్ దృవీకరణ పత్రం ఇవ్వాలని గ్రామ కార్యదర్శిని



అడిగితే ఇవ్వడం లేదని ఆరోపించారు. తనకు ఇంటి పన్ను రశీదు ఇవ్వకుండా కృష్ణ కుమార్ భార్య బోయి పుష్పకు ఇంటి పన్ను కట్టినట్టుగా రశీదు ఇచ్చారని తెలిపారు.ఈ విషయం తెలిసి తాను గ్రామ కార్యదర్శి ప్రేమదాస్ ను నిలదీస్తే తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని, మరోసారి ఈవిషయంపై తన వద్దకు వస్తే పోలీసులకు పిర్యాదు చేస్తానని బెదిరిస్తున్నాడని విజయ్ ఆరోపించారు.ఈ విషయమై తాను జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కావున ఉన్నత అధికారులు ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. అయితే ఈ విషయమై జిపి సెక్రెటరీని ఫోన్ లో వివరణ కోరగా సదరు ఇంటికి సంబంధించి మేకల విజయ్ కుమార్, తన చిన్నామ్మ కోడలు పుష్పల మధ్య వివాదం కొనసాగుతుందని దీనికి సంబంధించిన వివాదం కోర్టులో ఉందని ఈవిషయమై తనకు సంబంధం లేదని సమాధానమిచ్చారు.

# రాష్ట్ర బడ్జెట్ లో జిల్లాకు మొండి చెయ్యి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో జిల్లాలో ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ గురువారం ప్రకటనలో విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు జిల్లాకు నిధులు తీసుకవరావడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గోదావరి నది పై వంతెన, గూడెం ఎత్తిపోతలు చివరి ఆయకట్టు వరకు విస్తరణ, రాళ్ళవాగు పై కరకట్ట, మాతా శిశు ఆసుపత్రి, మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని తెలిపారు. అదే విధంగా గత 5 సంవత్సరాలుగా చెన్నూరు నియోజకవర్గంలో పంటలు నీట మునిగి నష్ట పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించడానికి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. జిల్లా యువత చిరకాల కోరిక ఉన్నత విద్యకు జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలను బడ్జెట్ లో ప్రకటించలేదన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన జిల్లాను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. జిల్లా నుండి సింగరేణి ద్వారా వేల కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తున్నా, ఆ నిధులను ఇక్కడ ఖర్చు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైన జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, జిల్లాకు అత్యధిక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# మనోవికాస్ పాఠశాలలో ఘనంగా శ్రీయాన్ని జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలానికి చెందిన బిజెపి పార్టీ మండల నాయకుడు వంజరి వెంకటేష్, మహేశ్వరి దంపతుల కుమార్తె శ్రీయాన్ని ప్రథమ జన్మదిన వేడుకలు పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలల్లో పాఠశాల విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు,ఉపాద్యాయులు,సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వంజరి వెంకటేష్ మాట్లాడుతూ,పుట్టినరోజు,పెళ్లి రోజు సందర్భంగా డబ్బులు వృధా చేయకుండా,మంచి కార్య క్రమాలు చేయాలని సంకల్పించుకొని,కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనోవికాస్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అసెంబ్లీ సమావేశం

**సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు మహిళలను సైతం చేర్చాలి**

**అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞాన ప్రకాష్ సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో క్లబ్ అసెంబ్లీ సమావేశం హోటల్ వంశీ ఇంటర్నేషనల్ లో జరిగింది. ఇందులో ముఖ్య ఉద్దేశము ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలు, సంవత్సరం వరకు జరిగే కార్యక్రమాలు అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞాన ప్రకాష్, డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్ కు వివరించారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ గా ఉన్నారు గట్టు జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ ఎండ్ పోలియో అనే నినాదంతో ప్రతి రోటేరియన్ 10 డాలర్లు రోటరీ ఫౌండేషన్ కు ఇచ్చి పోలియోని శాశ్వతంగా నిర్మూలించాలని వివరించారు. దానికిగాను సభ్యులంతా రూ.50వేలు రోటరీ ఫౌండేషన్ కు చెల్లించామన్నారు. అదేవిధంగా క్లబ్ మెంబర్ షిప్ సంఖ్యను పెంచి మహిళా రొటేరియన్లను ఇందులో చేర్పించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే శాశ్వత ప్రాజెక్టును చేయాలని సూచించారు. క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గిరీష్ కుమార్, మెంబర్షిప్ డైరెక్టర్ ఎల్లంకి రాజశేఖర్, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ కోటగిరి



చంద్రశేఖర్, రోటరీ ఫౌండేషన్ ప్రేమ్ కుమార్,సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేములవాడ దేవిదాస్ వీరు క్లబ్ లోని ముఖ్య పాత్రలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రొటేరియన్ పద్మ శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ గౌరీ శంకర్, కోశాధికారి కసుబ సంపత్ కుమార్, 30 మంది రొటేరియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు,మహిళలపై జరుగు నేరాలపై అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఉర్దూ మీడియంలో పోలీస్ శాఖ, వైద్య శాఖ, ఆధ్వర్యంలో మత్తుపదార్థాలుపై అలాగే మహిళలపై జరుగు నేరాలపై గురువారం విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గంజాయి, డ్రగ్స్, లాంటి వాటికి దూరంగా ఉండాలని,వీటి వలన జరిగే అనార్థాల గురించి, విద్యార్థులు వివరంగా తెలియజేశారు.ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడినవారు, ఏఒక పనిలో విజయం సాధించలేరని, వారి జీవితమే చిన్నాభిన్నం అవుతుందని తెలియజేశారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు అన్నారు. మహిళలకు జరిగే, నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో డాక్టర్ విజయ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు,




పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో బిసిలకు రూ.20 వేల కోట్లకు రూ.9.900 కోట్లేనా..?


**బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో బిసిలకు రూ.20 వేల కోట్లు, సంవత్సరానికి లక్ష కోట్ల నిధులు కేటాయిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం రూ.9, 900 కోట్లు ప్రవేశపెట్టి ఎన్నికల వాగ్దానం విస్మరించిందని బి ఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ విమర్శించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలకు జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య అభివృద్ధి కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేక పోయిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులు సాధ్యం కాని పరిస్థితుల్లో ఉపాధి అవకాశాల అభివృద్ధి కోసం పెద్దగా నిధులు కేటాయింపు జరగలేదన్నారు.తెలంగాణ సమాజంలో రెండు కోట్ల మంది అసంఘటిత రంగంలో పనిచేసే బహుజన శ్రామిక కార్మికుల సంక్షేమం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకపోవడం అత్యంత శోచనీయమన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బడ్జెట్ లో నిధులు కేటాయించి వాస్తవ పరిస్థితుల్లో అందుకు భిన్నంగా ఖర్చులు జరిగాయాని విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ఆ ప్రభుత్వ బాటలో నడుస్తే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులకు సన్మానం.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

బదిలీ పై వెలుచున్న ఊపధ్యాయులను గ్రామస్తులు ఘణంగా సన్మానించారు.మాక్లూర్ మండల గంగరమంద పాఠశాల ఉపధ్యాయులు కె వి రమణచారి,మనీష, అనిత ఈ పాఠశాలలో 13 సంవత్సరాలుగా ఉద్యోగం రిత్య ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి, బదిలీపై వెలుచున్నసందర్భముగా,ఈ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా గ్రామస్తులు మాట్లాడుతూ, పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం కోసం విశష కృషి చేశారని. పిల్లలతో మమేకమై,విద్యార్థులు అర్థమయ్యేవిధంగా బోదించారని అన్నారు. గ్రామంలో గ్రామవ్యక్తులుగా యుండి,ఇలా బదిలీపై వెళ్లడం బాధాకరణమని, ఐన బదిలీపై వెళ్లడం ఉద్యోగులకు తప్పని సరి అని అన్నారు. కార్యక్రమములో మాజీ సర్పంచ్ అనుగు గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు ,వసుంధర, జమీల్,రాజారామ్, గోదావరి,సుజాత,స్రవంతి గ్రామస్తులు,ఎం ఎ ప్రసాద్, భూమన్న,రమేష్,నీరజ్, రాజు,జనార్ధన్,మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ బడ్జెట్ కేటాయింపు విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**పిడిఎస్యు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కేవలం విద్యారంగానికి రూ.21,292 కోట్లు (7.31%) మాత్రమే కేటాయించారని విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని, ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయకపోతే పేద బడుగు బలహీన వర్గాలకు చదువు దూరమవుతుందని,ఇప్పటికైనా బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలో వీసీ నియమకాలు చేపట్టాలని, నగరంలో మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలను నిర్మించాలని, సంక్షేమ హాస్టల్లో సౌకర్యాలు పెంచాలని సొంత భవనాల నిర్మించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వరప్రసాద్, దేవదాస్, నాందేవ్, నితీష్, శ్రీకాంత్, ఆకాష్, వంశీ, రాహల్, సాయి తేజ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో కాలుతో తన్ని చేతితో కొట్టిన సీఐ

**- తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే మొబైల్స్ లాగేసుకున్న కానిస్టేబుల్, హోంగార్డ్.**

**- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి.**

చేవెళ్ల 25

చేవెళ్ల మండల కేంద్రంలోని ట్రాఫిక్ సీఐ వెంకటేశం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తిపై వీరంగం చేస్తున్న సమయంలో కెమెరా తో ఆ వీడియోను తీశారు. సోమవారం రోజున చేవెళ్ల నుండి వారి గ్రామమైన ముడిమ్యాల కు వెళ్తున్న టేకులపల్లి మహేష్ తన మిత్రులతో కలిసి వెళ్తున్న క్రమంలో ప్రభుత్వ కళాశాలకు దగ్గరలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న టేకులపల్లి మహేష్ కు అధికంగా రీడింగ్ రావడం జరిగింది. కారులో నుండి కిందికి దిగు అని పోలీసులు ఇబ్బంది పెట్టగా క్రిందికి



దిగి తోటి మిత్రులతో కలిసి ఎవరైనా రాజకీయ నాయకులకు లేదా తెలిసిన వారికి ఫోన్ చేసి మాట్లాడించే ప్రయత్నంలో రోడ్డు పక్కకు వెళ్లారు. దీనినే అలుసుగా తీసుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ జందార్ శీను, హోంగార్డు కేశవ్ లు వాళ్లు నిలుచున్న దగ్గరికి వెళ్లి రీడింగ్ వచ్చిన మహేష్ ను కాలర్ పట్టుకుని లాగుకుంటూ బూతులు తిట్టుకుంటూ కాళ్లతో తన్నడం చేతితో కొట్టడం జరిగింది. కానిస్టేబుల్, హోంగార్డు తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే తిట్టుకుంటూ వాళ్ళ మొబైల్ ఫోన్లను లాక్కోవడం జరిగింది. పోలీస్ వాహనంలో ఇద్దరిని స్టేషన్ కు తరలించారు. ఈ సీఐ తీరే వేరు ఇతను చేవెళ్ల ప్రాంతంలో ట్రాఫిక్ పైన దృష్టి పెట్టడు కానీ ఫైన్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ఎక్కువ దృష్టి పెట్టడం ఇతని నైజం ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరైనా బలసిన వ్యక్తులు దొరికితే పట్టి పిండడమే ఇతనికి అలవాటు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు పెట్టాలి వాహనాలు సీజ్ చేయాలి కానీ ఈ కొట్టడం సరైనది కాదని చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు.

# శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి పిఠాధిపతులు

**శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహా రాజ్ ని దర్శించుకున్న గురుస్వాములు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ ని గురు పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం కండ్ల కొయ్య, మేడ్చల్, హైదరాబాద్ ఆశ్రమంలో కలిసి పాదపూజ చేసి, పూలమాల, శాలువ, దక్షణ తో ఘనంగా సత్కరించి గురువు ఆశీర్వాదాలు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల నాగభూషణం గురుస్వామి- నిజాంబాద్, శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర సీనియర్ ప్రచార కార్యదర్శి నసుల్లాబాద్ సాయి గౌడ్ గురు స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలిపుర్ రాజు గురుస్వామి,పాలకుర్తిదత్తుగురుస్వామితోపాటు ప్రతినిధులు వేముల గంగాధర్( లంక), తాడ్కోల్, మెతుకుల మల్లేశం గురుస్వామి- ఇండోర్ ,పుట్టి సాయిలు



స్వామి బాన్సువాడ వారితోపాటు తదితరులు, పాల్గొన్నారులి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-07-2024
4

## తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని బిజెపి ఎంపీలు వమ్ము చేసారు



భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్నప్పటికీ న్యాయం జరగలేదు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రాష్ట్ర బడ్జెట్ విషయంలో అన్యాయం విభజన చట్టం 2014లో ఉంటే అప్పటి నుండి లేని కేటాయింపులు ఈసారి బడ్జెట్ లోనే ఎందుకు చేసారు.ప్రధాని కుర్చీ కాపాడు కునేందుకే బడ్జెట్ లో నితీశ్,చంద్రబాబు,రాష్ట్రాలకు న్యాయం చేసారు.లోక్ సభ ఎన్ని కల్లో బిజెపికి సహకరించిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారు.చిత్తశుద్ధి ఉంటే బిజెపి ఎంపీలు తెలంగాణకు జరిగిన అన్యాయపై పోరాటం చెయ్యాలి.

## విద్యారంగానికి నిరాశపర్చిన రాష్ట్ర బడ్జెట్ : పిడిఎస్‌యు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యు నిరసన

విద్యారంగ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి నిధులు పెంచాలి.

- నామాల ఆజాద్ పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర విద్యారంగ అభివృద్ధి కోసం కేంద్రీకరిస్తామని మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు కేవలం 7.3% నిధులు మాత్రమే కేటాయించడంచడం ఎంతవరకు సమంజసమని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామల ఆజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ లు విమర్శించారు. స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అరవై ఫీట్ల రోడ్ లో రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం ను నిరసిస్తూ పిడిఎస్‌యు అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ విద్యారంగం పైన కేంద్రీకరిస్తామని మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచారాణత్మక బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం శోచనీయం అన్నారు. కేవలం 21389 కోట్లు కేటాయించి మాటల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా తేలిపోయిందన్నారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల అమలు గురించి ఈ బడ్జెట్లో ప్రస్తావనే చేయకపోవడం దుర్మార్గం అన్నారు. సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు, గురుకులాలకు సొంత భవనాలు, వాటి అభివృద్ధి పైన స్పష్టమైన వైఖరి వెల్లడించకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు.

విద్యార్థులకు గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల అమలుపై ప్రస్తావన లేదన్నారు. స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్‌మెంట్ బకాయిలు ప్రతి ఏడాది పెండింగ్ లేకుండా విడుదల చేస్తామని చెప్పలేదు. పైగా పెండింగ్ నిధులు విడుదల పైన ఊసే లేదన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి పైన సమగ్రమైన ప్రణాళిక రూపొందించలేదు కేవలం 500 కోట్లు కేటాయించి మౌలిక వస్తువులకు మాత్రమే పరిమితం అవడం ఎంతవరకు సమంజసం అన్నారు. తక్షణమే బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు విజయ్ రెడ్డి, తరుణ్, అరుణ్, ప్రసాద్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాము పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గ్యారెంటీల గారడీ.. అంకెల గారెడిలా మారింది

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఎన్నికల్లో గ్యారంటీల గారడి ఇప్పుడు అంకెల గారడీలా మారిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రోజు మరిపెడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆత్మ స్తుతి పర నిందలా మారిందనీ,బడ్జెట్లో హామీల ప్రస్తావన లేదని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో బడ్జెట్ ఉందన్నారు.ఇచ్చిన హామీల ప్రస్తావన ఏ ఒక్కటి లేదనీ,అప్పులు తెస్తామని మళ్ళీ చెప్తుంది కాంగ్రెస్ తన మేనిఫెస్టో మర్చిపోయింది. 2,500 మహిళలకు ఇస్తామని చెప్పడంతో కోటి మంది అక్క చెల్లెళ్ళు ఎదురు చూస్తున్నారు అన్నారు.8 నెలలుగా మహాలక్ష్మి కాస్త మహా నిరాశగా మారిందాని,ఆసరా పెన్షన్లు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో చెప్పారు 4వేల పెన్షన్ ఇప్పటిదాక ఇవ్వలేదు ఊదర గొట్టి బడ్జెట్లో హామీల ప్రస్తావనే పెట్టలేదాని,పేదల ప్రభుత్వం అన్న కాంగ్రెస్ ఎందుకు ఇవ్వటం లేదన్నారు.విద్యా భరోసా కార్డు,స్కూటీలు ఇస్తామన్నారు.బడ్జెట్లో దాని ఊసే లేదు,ఆటో కార్మికులు వృత్తి నమ్ముకొని ఆటో నడుపుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి పొట్ట కొట్టిందని,చేనేత కార్మికుల కొరకు ఎలాంటి ప్రస్తావన లేదన్నారు.రాష్ట్రంలో ఆశా వర్కర్లు,రైతులు,చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి చీమ కట్టినట్టు కూడా ఉండటం లేదని బింగి రమేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## మైలారం గ్రామంలో ఘనంగా కొచ్చేర మైసమ్మ బోనాల పండుగ మహోత్సవం హాజరైన పిట్ల కృష్ణ మహా రాజ్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో గురువారం కొచ్చర మైసమ్మ బోనాల పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్లారం లింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతులు తపస్వి, బాలయోగి, శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మార్గదర్శకం చేశారు. డీజే బోనాల భక్తి పాటలతో డీజే బోనాల భక్తి పాటల తో బోనాల శోభాయాత్ర చేపట్టారు. ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామస్తులు, మహిళలు, భక్తులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త- భిక్కనూర్

మృతుని కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు.మండలంలోని కంచర్ల, పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందు మృతి చెందారు.అతనికి కుటుంబం అనాథలుగా మారారు.విషయం తెలుసుకున్న కంచర్ల,పెద్ద మల్లారెడ్డి గ్రామాలకు చెందిన పలువురు మృతుని కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా 13.500 రూపాయలు మృతిని కుటుంబ సభ్యులకు ఆర్థిక అందజేసిన వారిలో మెజీషియన్ సంతోష్,సురేష్ రెడ్డి,రవి,ప్రశాంత్,రాజేందర్ పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి

మల్లెపాక సాయిబాబా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్ గత రెండు నెలల క్రితం నిర్మాణం ఆగిపోయినది, గతంలో ఉన్న పాత హాస్పిటల్ కూల్చివేయడం వల్ల ఆపరేషన్ థియేటర్ కూల్చివేయడం వల్ల నార్మల్ డెలివరీ లు కూడా చేసే పరిస్థితి లేకుండా పోయింది, గతంలో ఉన్న డాక్టర్లు నలుగురు ఉండగా అందులో నుంచి ఇద్దరూ డాక్టర్లు హుజూర్నగర్ కు పోవడం వల్ల ఇద్దరు డాక్టర్లు ఉండడం వల్ల తుంగతుర్తి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వైద్య సదుపాయం అందడం లేదని అన్నారు,ప్రజలు ఆరోగ్య రీత్యా ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్న సూర్యాపేటకు జనరల్ హాస్పిటల్ కు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించి,రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు వైద్య సదుపాయం కల్పించాలని,బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి,మల్లె పాక సాయి బాబు,వేడుకుంటూ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## కార్మికుల సమస్యలను గాలికి అధికారుల భజనలో ఏఐటియుసి నాయకత్వం

ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కార్మికుల సమస్యలను గాలికి వదిలి ఏఐటియుసి నాయకులు అధికారుల భజన చేస్తున్నారని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య విమర్శించారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం సింగరేణి ఏరియాలోని కాసిపేట 1గని కార్మికులను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, కార్మికులకు పనిముట్లు సరిగ్గా లేక, ప్రమాదాలకు నెలవుగా కాసిపేట-1 గని మారిపోయిందని, మ్యాన్ రైడింగ్ నడిపే సమయాల్లో మార్పు గురించి గతంలో పలుమార్లు గని అధికారులకు విన్నవించిన ఇంతవరకు ఆ దిశగా ఆలోచన చేయకపోవడం వలన కార్మికులు తీవ్ర మానసిక, శారీరక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల వరకు సర్ఫేస్ లో శ్రమదానం పేరిట పనులు చేయించి, అనంతరం అండర్ గ్రౌండ్ లోకి పనికి వెళ్లాలంటే మ్యాన్ రైడింగ్ సమయం అయిపోయిందంటూ ఆపివేయడం వలన కార్మికులు నడుచుకుంటూ, పని స్థలాలకు వెళ్ళవలసి వస్తుందని, దీని వలన వారు తీవ్రమైన మానసిక, శారీరక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి, యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని, ఈ విషయమై పలుమార్లు గని అధికారులకు గతంలో విన్నవించినప్పటికీ ఇప్పటికీ ఆ దిశగా ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. ఇంత జరుగుతున్న ఏరియాలో గెలిచిన ఏఐటియుసి నాయకులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తూ, స్థానిక అధికారులతో కుమ్మక్కై, కార్మికులను మానసికంగా వేదిస్తున్నారని ఆరోపించారు. గనిలో కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే యాజమన్యం స్పందించి, కార్మికుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. గని కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు, ఏఐటీయూసీ విఫలం అయ్యిందని, ఏరియా వర్క్ షాపు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి బాయి బాట ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో జీర్ణించుకోలేని ఏఐటియుసి నాయకులు ఐఎన్టీయూసీని విమర్శించడం సిగ్గుచేటని, ఇప్పటికైనా గెలిచిన సంఘంగా తన బాధ్యతను ఏఐటీయూసీ నాయకత్వం గుర్తెరిగి, మసులుకోని, కార్మికుల పక్షాన ఉండి, వారికి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లరి లక్ష్మణ్, యూనియన్ ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్, నాయకులు బత్తుల వేణు, ఇదునూరి బాపు, కన్నయ్య, గొర్ల శ్రీనివాస్, ఎర్రవెల్లి శంకర్, బుస్స రాజేష్, నాగరాజు, దినేష్, బల్తా శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల మధ్య జన్మదినం జరుపుకున్న ఎస్సై స్వప్న



- ఎస్సై కు పలువురు నేతలు శుభాకాంక్షలు

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న పుట్టినరోజు వేడుకలు సాదాసీదాగా ఆటో కార్మికుల నడుమ జరుపుకున్నారు.గురువారం ఎస్సై స్వప్న జన్మదినాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ నుంచి కొత్తగూడెం,తుంగారం,వెల్లే ఆటో యూనియన్ నాయకులు,ఓనర్ కం డ్రైవర్లు,పోలీస్ స్టేషన్ లో ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్సై పుట్టిన రోజును పునస్కరించుకొని ఆటో కార్మికుల నడుమ ఆమె కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆటో కార్మికులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.తమను నమ్ముకున్న కుటుంబాలు మీకోసం ఎదురు చూస్తుంటారని వారిని దృష్టిలో పెట్టుకొని ఆటోలు తోలాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఆటో డ్రైవరు తమ వద్ద సి బుక్,డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్,పొల్యూషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రయాణికుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు.తమ ఆటోల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ప్రయాణించినట్లు అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ,రవి,~నిస్టేబుల్స్ అశోక్, రాంబాబు,రైటర్ కోటి,ఆటో యూనియన్ కార్మికులు షారీజ్,యాకూబ్,నాగేశ్వరరావు ఉమా, పాషా,రాధాకృష్ణ,ముంతాజు,నాగరాజు,సుధాకర్,యాకోబ్,రఫీ,ఆసిఫ్,నాగుల్ మీరా,పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన రంగాల్లో రాణిస్తూ స్వయం శక్తితో ఎదగాలని హయత్ నగర్ కు చెందిన బలరాం గౌడ్ అన్నారు.నేటి యువత పెద్ద చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం రాక నిరాశ చెందుతున్నారని,ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురుచూడకుండ ఎదగాలన్నారు.తన తండ్రి బలరాం గౌడ్ అందించిన ప్రోత్సాహంతో క్వశ్చన్ మార్క్ కేఫ్ అనే పేరుతో స్వయం ఉపాధి ఏర్పరచుకున్నానని బలరాం గౌడ్ కుమారుడు అచ్యుత్ కుమార్ గౌడ్ తెలిపారు.రుచికరమైన కాంటి నెంటల్, ఇటాలియన్, చైనీస్,ఐటమ్స్,మరియు కేఫ్,చట్స్,బేకరి ఐటమ్స్ సరసమైన ధరలకు లభిస్తాయని ఈ అవకాశాన్ని ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్యుత్ కుమార్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
26-07-2024



# అందరికీ ఆమోద యోగ్యమైన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు**
**మహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమైనదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబీర్ అన్నారు. నేను సలహాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశాను. మైనార్టీ శాఖకు రూ.3,003 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.33,124 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.17,056 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.9,200 కోట్లు, రెండు లక్షల 91వేల 159 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ రూ.72,659 కోట్లు కేటాయించారు. స్త్రీ శిశు సంక్షేమానికి రూ.2736 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు రూ.11,468 కోట్లు, విద్య రంగానికి రూ.21292 కోట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి రూ.22,301 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నాం. పట్టణాభివృద్ధితో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాం. వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రాతిపాదించిన రేవంత్ సర్కారు. గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం తీసుకువస్తున్నట్లు ప్రకటన చేశారు. ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. డ్వాక్రా మహిళ సంఘాలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. హైదరాబాద్ మెట్రో కు భారీగా నిధులు కేటాయించాం. పాతబస్తీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ఈ సంవత్సరంలోనే ప్రారంభించబోతున్నాం. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు. ముఖ్యంగా రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతు భరోసా పథకానికి రూ.15 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు. సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, సాగు నీటి రంగానికి రూ.29 వేల కోట్లు, విద్యుత్ శాఖకు రూ.15 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.15 వేల కోట్లు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం గృహనిర్మాణశాఖకు రూ.8 వేల కోట్ల నిధులు కేటాయించారు.

## ఆకస్మిక తనిఖీ..

**సూర్యాపేట జెడ్పి సీఈవో అప్పారావు, డిఆర్డిఎ పిడి మధుసూదన రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సూర్యాపేట జెడ్పి సీఈవో అప్పారావు డిఆర్డిఎ పిడి మధుసూదన రాజ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు,ఈజీఎస్ సిబ్బందితో సంపద వనాలపై అవగాహన నిర్వహించడం జరిగినది. వెలిశాల గ్రామంలో గల సంపద వనాలను సందర్శించారు. తొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు దళిత బంధు పథకంలో భాగంగా తాటిపాముల, తొండ వెలిశాల గ్రామాలలో లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించడం జరిగినది. వారి వెంట ఎంపీడీవో బి.లాజర్ మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, ఎంపీఓ మారయ్య , పంచాయతీ కార్యదర్శులు,వార్డు ఆఫీసర్లు,ఈజీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఆ క్వారీపై కన్నెర్ర ఎందుకు!

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



కోదాడ మోతె ఆ క్వారీ పై కన్నెర్ర ఎందుకు. అంటు క్వారీ చుట్టు ఉన్న వ్యవసాయ దారులు. రైతులు చర్చించు కుంటున్నారు. సర్వే నంబర్ 159 మరియు 161 గల భూమిలో గత ఇరవై ముప్పది ఏండ్లుగా రెండు తరాలు గా కొనసాగిస్తున్న ఈ క్వారీ తో క్వారీ ప్రక్కన ఉన్న భూములకు సంబంధించిన రైతులు, వ్యవసాయ దారులు ఎవరికి పిర్యాదులు చేయలేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల జరుగుతున్న వరస సంఘటనలతో అచ్చర్యానికి గురౌతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనసాగిస్తున్న, క్వారీలో సుమారు ఇరవై మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాప్పటికి. క్వారీలో ఎలాంటి ఆ సంగీక చర్యలు లేకుండా క్రమ పద్ధతిలో నడవడం వలన లేని పోని తప్పుడు ఆరోపణలు సృష్టించి, పలు రకాల అభియోగాలను మోపి దాని ద్వారా లబ్ధి పొందడమే పనిగా కొంత మంది చిల్లర చేష్టలకు పునుకుంటూన్నారని రైతులు మండల వ్యాప్తంగా చర్చించు కుంటున్నారు. ఈ క్వారీ కి సంబంధం లేని అధికారులను సైతం ఈ ఘర్షణ లోకి లాగడం క్వారీ లో పని చేస్తున్న. ఒక సహా ఉదోగి నిర్వహకం తో ఈ క్వారీ తరచూ వివాదాలకు కేంద్రం అవుతున్నట్లు సమాచారం. ఈ క్వారీ యజమాని కార్పొరేట్ సోషల్ రిస్పెన్స్ క్రింద అనేక మంది కుటుంబాలకు విద్యా. వైద్య, ఆర్థికంగా ,ఆదుకోవడమే శాపంగా భావించి ఒకర్ని మించి ఒకరు తప్పుడు ఆరోపణలు తప్పుడు ఫిర్యాదులలో ఎంతో కొంత డబ్బు గుంజడమే లక్ష్యం గా క్వారిని అక్రమాల క్వారీ అంటూ తప్పుడు పిర్యాదులు చేస్తున్నారని, మాగ్రామానికి చెందిన బాధిత రైతులు ఎవరు లేరన్న .మాట నిజమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల క్వారిని సంధర్శించిన, లోక యుక్త మైనింగ్ అధికారుల బృందం ఎలాంటి తప్పుడు పత్రాలు క్వారీ నిర్వహణలో లేవని ప్రభుత్వానికి చెల్లించే. ప్రతి పన్నులు చెల్లిస్తున్నారని నిబంధనల ప్రకారం కొనసాగిస్తున్న .క్వారీలో తప్పుగా అర్థం చేసుకున్న కొందరు పిర్యాదులు చేసి అధికారులను, తప్పు దోవ పట్టించి సమయం వృధా చేయవద్దని స్పష్టం చేశారనీ. కాగా ఇక నుంచైనా ఈ లాంటి ఘటనలు పునర వృత్తం కాకుండా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.



### క్వారీ పక్క గట్టు రైతు మేకల కాశయ్య వివరణ

మా సెలకలకు క్వారీతో ఎలాంటి సమస్య లు రావడం లేదని ,కొందరు క్వారికి దగ్గరలో లేరని డబ్బు కోసమే తప్పుడు పిర్యాదులు చేస్తున్నారని. క్వారీ కి వచ్చిన ప్రతి అధికారి పూర్తి గా పరిశీలన చేస్తున్నారని వివరించారు.

## రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడని కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి

**కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్టానికి నిధులు కేటాయించి పోవడానికి నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె భజంగీర్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి నిధులు కేటాయించక పోవడమే గాక గాడిద గుడ్డు నిచ్చిందని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీకి చెందిన వివిధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు పట్టణంలోని బాపు జగ్జీవన్ రామ్ చౌరస్తా లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి నిప్పట్టించి దగ్ధం చేసి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని దక్కించుకోవడానికి వారికి కావాల్సిన రాష్ట్రాలకు నిధులు కేటాయించారే తప్ప కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు ఎటువంటి బడ్జెట్ కేటాయించలేదని వారు నిశితంగా విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో యువతకు, రైతంగానికి, ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్‌లు నిశితంగా విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోడీ వందలాది మంది యువకుల బలిదానాలతో గత పది సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏనాడు నిధులు కేటాయించక పోవడమే గాక ఘర్షణ వైఖరి అవలంబిస్తూ అన్యాయం చేశాడని వారు విమర్శించారు.అంతేగాక రెండో తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి, ఏసియా లోనే అతిపెద్ద ఏకశిలగా ఉన్న భువనగిరి కొటను టూరిజం పార్క్‌గా తీర్చిదిద్దడమే గాక, ఎంఎంటీఎస్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో నిధులు కేటాయించలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ లు నిశితంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలకు నిదర్శనం కేంద్రం ప్రకటించిన బడ్జెట్ అని మోడీ వ్యతిరేక నినాదాలు చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రం ఆగమైంది. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నా పెడచెవిన పెట్టిందని. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయిస్తే జిల్లాకు మేలు జరిగేదన్నారు. ఈసారి బడ్జెట్లో కేంద్రం నిధులు కేటాయిస్తారేమోనని చూసిన తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నిరాశే మిగిల్చిందని విమర్శించారు,. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అన్నివర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని వారు మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్,హీరే కార్ శ్రీనివాస్,దాకూరి ప్రకాష్,గ్యాస్ చిన్న,కొల్లూరి రాజు,కాకునూరి మహేందర్, చారి,సిరిపంగ చందు,ఉపేందర్,ఏండి సైఫ్,కుచ్చుల రాజు,మహంకాళి సురేష్,నాకోటి రాము,తదితరులు పాల్గొన్నారు

## అంగడికి పోయి గొంగడి కొన్నట్లుగా 70 అబద్దాలతో 70 పేజీల బడ్జెట్ చదివిన భట్టి

**బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం దగ్ధం**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాంటి బడ్జెట్ తీసుకురాలేని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాజీనామా చేయాలంటూ స్థానిక వినాయక చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దానం చేశారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తాలు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో గురువారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ .. పేరు గొప్ప ఊరు దిబ్బలా ఉన్నదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన తెలంగాణ బడ్జెట్ 70 పేజీల పుస్తకంలో 70 అబద్ధాలతో చదివారని ఎదవ చేశారు.చేతగానమ్మకు మాటలు ఎక్కువ అన్న చందాన భట్టి చేసిన ప్రసంగం ఆయన ప్రభుత్వానికే వర్తిస్తున్నట్లు ఉన్నదని విమర్శించారు. చెప్పుకోవడానికి రూ.2,91,159కోట్లతో బడ్జెట్.ఖర్చేమో రూ.2,20,000 వేల కోట్లు అంగడికి పోయి గొంగడి తెచ్చినట్లు.. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి తెచ్చే బడ్జెట్ ప్రకటిస్తామని కొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలపై మరో గాడిద గుడ్డు మోపినట్లు బడ్జెట్ ఉందని వారు విమర్శించారు.భువనగిరి నియోజవర్గ అభివృద్ధి కోసం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభలలో ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతూ తనను గెలిపిస్తే తన సొంత నిధులతో కోట్లు ఖర్చుపెట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇవ్వడమే గాక, భువనగిరిలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తన సొంత నిధులతో బాగు చేస్తానని ఆయన ఇచ్చిన హామీ హామీగానే ఉండిపోవడమే గాక ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో భువనగిరి నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని బిజెపి నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో పోరాడి ప్రత్యేక నిధులను తేవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఓ బి సి మోర్చ అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, జనగాం నరసింహ చారి, నల్లమోస వెంకట్ గౌడ్,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేశ్, కొల్లోజు సతీష్ ,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు మల్లికా,నాగేష్ ఎదగనిసంతోష్ రాజు, బూరుగుమణి గౌడ్ రాజు నాయక్, పట్నం దిలీప్ నగేష్, సంతోష్ రమేష్.భువనగిరి భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యదర్శి కలకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## పేద దళితులను మోసం చేసిన నెమరుగోముల్ల వెంకటేశ్వరరావు!

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి




తొండ గ్రామానికి చెందిన నెమరుగోముల వెంకటేశ్వరరావు 20 సంవత్సరాలుగా గండమల్ల అనంతం తండ్రి రామచంద్రయ్య 0-20 గుంటలు భాషమల్ల సుందరయ్య తండ్రి లచ్చయ్య 0-30 గుంటలు కందుకూరి చంద్రయ్య తండ్రి చంద్రయ్య 0-20 గుంటలు తొండ గ్రామ శివారులో401 సర్వే నెంబరు లొ భూమిని కొనుగోలు చేశాడు. మొత్తం డబ్బులు గుంటకి వంద రూపాయలు చొప్పున మొత్తం 2000 రూపాయలు చెల్లించి నెమరుగోముల్మ వెంకటేశ్వరరావు దగ్గర నుండి1980 సంవత్సరంలో కొనుగోలు చేశారు. భూమిని అమ్మిన కానుండి పట్టా చేయమని ప్రాధేయపడుతున్న వాళ్లకు 20 సంవత్సరాల నుండి వెంకటేశ్వరరావు పట్టా చేయకుండా నానారకాలుగా ఇబ్బంది పెడుతూ ఇప్పటివరకు పట్టా చేయకుండా వాళ్ల మీద దౌర్జన్యంగా కేసులు పెడుతూ వారిని ఇంకా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ, ఇట్లా చాలామంది దగ్గర నగదు తీసుకొని పట్టా చేయకుండా కొంతమంది రైతులు తిరిగి తిరిగి మానసికంగా విసిగి చెంది మరణించారు. రికార్డులను తారుమారు చేస్తూ అనేక భూమి సంబంధించిన రికార్డులను తనకు అనుకూలంగా చేసుకొని అనేక భూ సమస్యలకు ముఖ్యకారకుడు ఉన్నత సూత్రాదారుడు దీనిమీద ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయమని బాధితులు కోరారు.

## వేద మంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**గోవింద నామస్మరణలతో మారుమోగిన స్వర్ణ గిరి**

**సహస్ర దీపాలంకరణలో పాల్గొన్న 3000 మంది భక్తులు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కలియుగ దైవం శ్రీదేవి భూదేవి సమేత స్వర్ణగిరిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వైభవం మండపంలో మేళ తాళాలతో వేద మంత్రోచ్చరణలతో నిత్యం స్వామి వారి సన్నిధి లో ఉన్న ప్రధాన అర్చకులు నిత్య కళ్యాణోత్సవం ను అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. కౌసల్య సుప్రజా రామపూర్వాసంధ్యా ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దుల కర్తవ్యం దైవమాహినికం అంటూ స్వర్ణగిరి శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారికి గురువారం ఉదయం 5 గంటలకు వేద పండితులు సుప్రభాత సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మి అమ్మ వారు కొలువై ఉన్న గోపృష్ఠ దర్శనం చేసుకున్న భక్తులు.. తదనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మాడవీధుల ప్రదక్షిణతో మేళ తాళాల మధ్య అర్చకులు స్వామివారికి పలు రకాల పూల దండలతో తోమాల సేవను నిర్వహించారు. తదనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సువర్ణ కుంభ తీర్థ కార్యక్రమాన్ని వేదమంత్రాలతో అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు వేయి నామాలను పటిస్తూ వేంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన నిత్య సుదర్శన నారసింహ మూల మంత్ర హావనం, అనంతరం స్వామీ వారికి ఆరగింపు తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ప్రతి గురువారం పూజ అనంతరం మూలవిరాట్ అన్ని ఆభరణాలు పువ్వులు మొదలైన వాటిని విసర్జిస్తారు. ధోతి ఉత్తరీయంలో బంగారు వాకిలి ముందు మండపంలో అర్చకులు తిరుప్పవాడ సేవను అర్జీత సేవగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రతిరోజు ఉదయం 10:30 గంటలకు స్వామి వారికి వైభవం మండపంలో మేళతాళాల మధ్య వేదమంత్రోచ్చ రణలతో అర్చకులు స్వామివారికి నిత్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతిరోజు స్వర్ణ గిరిలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణ లో భాగంగా గురువారం సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తదనంతరం సాయంత్రం 5:30 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులందరు గోవింద నామస్మరణ పటిస్తూ మేళతాళాల మధ్య వేదమంత్రోచ్చారణలతో స్వర్ణగిరీషునికి తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించారు. ఉత్సవ సేవ అనంతరం స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్రదీపాలంకరణ సేవ నాదనీరాజన ఉత్సవం నిర్వహించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-07-2024


## నల్లబెల్లి సెర్ప్ సిసి రవి మృతి

### రవి కుటుంబ సభ్యులను ఓదార్చిన డిఆర్డిఏ పిడి

### భారీగా తరలివచ్చిన సెర్ప్ ఉద్యోగులు, మహిళలు

టైమ్స్ఆఫ్ వార్త-నర్సంపేట:





నల్లబెల్లి మండలం మేడపెల్లి గ్రామానికి చెందిన వీలసాగరపు రవి అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. రవి మృతి సమాచారం అందుకున్న డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్ట్ అధికారి కౌసల్య దేవి, ఏపిడి రేణుక దేవితో కలిసి మేడపెల్లి చేరుకొని రవి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా రవి మృతి సమాచారం అందుకున్న జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయ కులు మహిళా బృందాల సభ్యులు భారీగా తరలి రావడంతో మేడేపల్లి శోకసముద్రంగా మారింది. రవి అంతిమయాత్రలో జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గుం డేటి కుమారస్వామి, గోలి కొమురయ్య, గడ్డి అశోక్, సురేష్, సుధాకర్, ఏకాంబరం, శోభ, కిరణ్, సింగార బాబు, రాజయ్య, శోభ, శారద, పద్మ, కరుణ, జిల్లాలోని ఏపీఎంలు, సీసీలు, వివోఏలు, మండలంలోని వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, మహిళలు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.

## పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ యాకూబ్ రెడ్డికి ఘనంగా సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట ప్రాంతీయ పశు వైద్య అధికారి యాకూబ్ రెడ్డి బదిలీపై మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట వెళుతున్న సందర్భంగా మండల పశు వైద్య అధికారి రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుదీర్ఘకాలం మూగజీవాలకు సేవలందించి, ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ పశుపోషణలో మెరుగైన సలహాలు ఇస్తూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, రైతులు పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్, భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి, రాజేశ్వరి, విజేందర్, ఐలయ్య, యాకేష్ కన్నా, రవి, గోపాలమిత్ర సంపత్, రజిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

- రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వరంగల్ కి మొండిచేయి...
- భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..
- తెలంగాణ బడ్జెట్ లో వరంగల్ జిల్లా ప్రజలకు మిగిలింది గాడిద గుడ్డే.
- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది
- రాష్ట్ర బడ్జెట్లో వరంగల్ జిల్లాకి నిధులు తీసుకురాని ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేయాలి
- ఆరు గ్యారెంటీలు + తెలంగాణ బడ్జెట్ = గాడిద గుడ్డే
- గంట రవి కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:





వరంగల్ మహా నగరంలోనీ హెడ్ పోస్టాఫీస్ చౌరస్తాలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్లో వరంగల్ జిల్లాకీ గుండుసున్న జీరో ప్రకటించింది. వరంగల్ జిల్లాకి జరిగిన వివక్షపై వరంగల్ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు. గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవి కుమార్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అంగడి పోయి.. గొంగడి కొన్నట్టు మాదిరిగా, రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్కు రూ.500 బోనస్ అంటూ వరంగల్ రైతు డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మారుస్తున్నదని వరంగల్ బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. మ్యానిఫెస్టోలో భాగంగా వరంగల్లో విడుదల చేసిన బుక్లెట్ పేజీ నంబర్ 8లో రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే అంటూ మడత పేచీ పెడుతున్నదని మండిపడ్డారు. ధాన్యానికి రూ.2,183 ఉంటే రూ.2,683, మక్కజొన్నకు రూ.1,870 ఉంటే రూ.2,200, కందులకు రూ.6,300 ఉంటే రూ.6,700 ఇలా ప్రతి పంటకు ఎంత ఇస్తామన్నది కాంగ్రెస్ పార్టీ నమ్మబలికిందన్నారు. మన ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు సీతక్క, కొండా సురేఖ, ఇతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. వారు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను ఎందుకు మరిచారు. రైతులకు ఏమి సమాధానం చెబుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే భారతీయ జనతా పార్టీ తరుపున రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రధాని మోడీ రైతుల పక్షాన నిలబడి ఎరువుల, విత్తన సబ్సిడీలు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణ మాఫీ ఒకేసారి అవుతుందని ఆశపడ్డారన్నారు. ఆ తర్వాత మాట మార్చి మళ్లీ ఆగస్టు 15 అంటూ హామీ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు పండించే ధాన్యంపై అసలు అవగాహనే లేదని, రాష్ట్రంలో 3కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిస్తుంటే ప్రభుత్వం కొనుగోలు చేసేది రెండు సీజన్లకు కోటీ 30 నుంచి కోటీ 40లక్షలు సేకరిస్తారన్నారు. పట్టాదారు పాసుపుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకుంటామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించినా ఆ విధానం అమలు కాకపోవడం గమనార్హం. కాగా జిల్లాలో రేషన్కార్డును ప్రామాణికంగా తీసుకొని రుణమాఫీ ప్రక్రియ చేపట్టడంతో కొంత మంది రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరిందని,అదే పట్టాదారు పాసుపుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకున్నట్లయితే సుమారు లక్షకుపైగా రైతులకు మేలు జరిగేదని, రూ.2 లక్షలకుపైగా రుణం ఉంటే పై మొత్తాన్ని వచ్చేనెల 15 లోపు చెల్లిస్తేనే మాఫీ వస్తుందని లేకపోతే వర్తించదని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు తగిన నిధుల ఊసు లేదని, బడ్జెట్ కేటాయింపులకు ఆదాయం ఎక్కడి నుండి వస్తుందో లెక్కా పత్రం లేదని, రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసే దమ్ము లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, కాసు శిల్ప, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యదర్శి గడల కుమార్, సుమన్ కత్రి, కిసాన్ మోర్చా నాయకులు సాంబయ్య యాదవ్, ఎస్సీ మోర్చా నాయకులు, మాదాసిరాజు, బీజేపి నాయకులు చిలువేరు రాజేందర్, కూచన క్రాంతి కుమార్, శ్రీ రామోజు మోహన చారి, కర్నివాసు తోటరాజు, మండల డివిజన్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరులు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

### వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



పౌరులు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం వర్ధన్నపేట మండలం నీలగిరి స్వామి తండా శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని విశ్వనీయ సమాచారం మేరకు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రూ.6190 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ దాడిలో ఎస్సై ఎం.రాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చెబితేనే సభకు కేసీఆర్..

(మొదటి పేజీ తరువాయి)..

చేశారు. గురువారం శాసనసభలో బడ్జెట్ను ప్రతిపాదించిన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, ఎమ్మెల్సీలు మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్తో కలిసి భట్టి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. బడ్జెట్ ప్రతిపాదించే సమయంలో కేసీఆర్ హడావుడిగా సభకు వచ్చారనీ, అంతే హడావుడిగా వెళ్లిపోయారని అన్నారు. తన ప్రసంగం పూర్తయ్యే వరకూ సభలో ఉండకుండా బయటకెళ్లి (మీడియా పాయింట్ వద్ద) ప్రెస్మీట్ పెడితే ఎలా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగాన్ని కేసీఆర్ పూర్తిగా వింటే తమ ప్రభుత్వం ఏం చేస్తోందనే విషయం ఆయనకు అర్థమయ్యి ఉండేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు కోసం రూ.17,700 కోట్లను కేటాయించి, ఒక్క రూపాయి విడుదల చేయలేదని భట్టి ఈ సందర్భంగా విమర్శించారు. అలాంటిది కేసీఆర్ ఆ పథకం గురించి బడ్జెట్లో ప్రస్తావించలేదంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధులను గత ప్రభుత్వం మాదిరిగా తాము దారి మళ్లించబోమని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయిస్తుందని వివరించారు. హైదరాబాద్లో మౌలిక వసతుల కల్పనకు ఎన్నడూ లేని విధంగా రూ.10 వేల కోట్లను కేటాయించామని తెలిపారు. ఇక్కడ ఎకో సిస్టమ్ను అభివృద్ధి పరుస్తామని చెప్పారు. తద్వారా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మానవ వనరులను, నైపుణ్యాలను మెరుగుపరుస్తామని అన్నారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్శిటీ (యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ) ఏర్పాటు అనేది ముందు చూపుతో తీసుకున్న నిర్ణయమని వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం పెద్ద పీట వేయనుందని వివరించారు. రుణమాఫీపై అందరూ పలు సందేహాలను వ్యక్తం చేశారనీ, అయినా దాన్ని అమలు చేసి చూపామని భట్టి ఈ సందర్భంగా చెప్పారు. అదే తరహాలో మిగతా పథకాలు, కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## విఫల సర్కారును చీల్చి చెండాడుతం

(మొదటి పేజీ తరువాయి)..



పద్దు కానీ లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసాపై అనేక ఆంక్షలు పెడుతున్నట్టు ప్రభుత్వం ప్రత్యక్షంగా చెప్తూనే రైతులను మోసం చేసింది అని కేసీఆర్ పేర్కొన్నారు 'గత ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని, ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలు ప్రవేశపెట్టింది. యాదవ సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. లబ్ధిదారులకు వారు చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వడం ద్వారా ఈ పథకాన్ని మూసివేసినట్టు అర్థమవుతున్నది. అట్టడుగు వర్గాల గొంతుకోసింది. దళితబంధు ప్రస్తావన లేనేలేదు. ఇది చాలా దుర్మార్గం. దళిత సమాజం పట్ల నిర్లక్ష్యానికి, ఫ్యూడల్ విధానానికి ఇది నిదర్శనం. మత్స్యకారులకు భరోసా లేదు. ఇందులో విశేషం ఏమిటంటే అంకెలు వచ్చినప్పుడల్లా ఆర్థికమంత్రి ఒత్తిఒత్తి పలకడం తప్ప కొత్తగా ఏమీ లేదు' అని ఎద్దేవా చేశారు. మహిళల పట్ల కూడా చాలా విషయాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉండేనని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. 'కొత్తగా లక్ష కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు. ఇవి రుణాలు, వాళ్లు ఇచ్చేది ఏముంటది? అది ఆల్రెడీ ఉన్న సీమే. దురదృష్టం ఏందంటే.. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మేం కూడా కనీసం ఆరుమాసాల సమయం ఇవ్వాలనుకున్నాం. నేను కూడా పెద్దగా శాసనసభకు రాలేదు. కానీ, బడ్జెట్ చూస్తే ఏ ఒక పాలసీ ఫార్ములేషన్ జరగలేదు. రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక విషయంలో కూడా ఈ అర్బక ప్రభుత్వం ఇప్పటివరకు పాలసీ ఫార్ములేషన్ చేసినట్టుగా కనబడుత లేదు' అని విమర్శించారు.

### రైతుబంధు ఎగ్గొట్టే యత్నం

'వ్యవసాయం విషయంలో మాకు స్పష్టమైన అవగాహన ఉండే. రాష్ట్రంలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలని, మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. వీళ్లేమో ఎగ్గొడుతామని చెప్తున్నారు. రైతులకు ఇచ్చిన డబ్బును పాడు చేసినం.చెడగొట్టినం. దుర్వినియోగం చేసినం అనే పద్ధతిలో దురదృష్టకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు' అని కేసీఆర్ మండిపడ్డారు. ఈ ప్రభుత్వం తన చర్యల ద్వారా తమది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని చెప్తున్నదన్నారు.. 'ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్తు సరఫరా చేయడం లేదు. నీళ్లు సరఫరా చేయడం లేదు. రైతులను చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇంకా రైతుబంధు, రైతుభరోసా ప్రస్తావనే లేదు. రైతుభరోసా ఎప్పుడు వేస్తారని మా ఎమ్మెల్యేలు అరిస్తే కనీసం సమాధానం చెప్పడం లేదు. రైతులను ఈ ప్రభుత్వం వంచించింది. వృత్తి కార్మికులను వంచించింది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

### కథ చెప్పినట్టు ఉంది కానీ,

ఇండస్ట్రియల్ పాలసీ ఏమిటి? ఏం లేదు వట్టిదే గ్యాస్.. ట్రాష్. ఇదేదో స్టోరీ టెల్లింగ్లాగా ఉంది తప్ప బడ్జెట్ లాగా లేదని కేసీఆర్ పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వ్యవసాయ పాలసీ ఏమిటి? పారిశ్రామిక పాలసీ ఏమిటి? ఐటీ పాలసీ ఏమిటి? ఇంకా ఇతర అనేక పాలసీలు.. పేద వర్గాలకు సంబంధించిన పాలసీ ఏమిటి? అనే ఏ ఒక దాని మీద కూడా స్పష్టత లేదు. అంత వట్టిదే గ్యాస్, ట్రాషే. చిల్లరమల్లర ప్లాట్ఫామ్స్ స్పీచ్లాగా ఉన్నది తప్ప బడ్జెట్ ప్రసంగంలా లేదు. రాజకీయ సభల్లో చెప్పినట్టుగా ఉంది తప్ప ఏ ఒక పాలసీని కూడా నిర్దిష్టంగా ఈ పనిని మేం ఇలా సాధిస్తాం.. మా గోల్స్, టార్గెట్స్ ఇవి అనే పద్ధతి కానీ, పద్దు కానీ లేదు. ఇది పేదల బడ్జెట్ కాదు. రైతుల బడ్జెట్ కాదు. ఎవరి బడ్జెటో విశ్లేషణలో తెలుస్తది. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టం. చీల్చి చెండాడుతాం' అని కేసీఆర్ హెచ్చరించారు.

## రాబోవు స్థానిక ఎన్నికల్లో అందరూ సమన్వయంగా కృషి చేయాలి

### పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలు

### కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు డాక్టర్ జాడీ రామరాజు నేత

టైమ్స్ఆఫ్ వార్త-ములుగు జిల్లా:




ములుగు జిల్లా మంగపేట మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిలుగా పల్లా బచ్చయ్య రైతు బందు మాజీ జిల్లా అధ్యక్షులు, భర్తపురం నరేష్ మంగపేట మండలం ఇంచార్జి, డాక్టర్ జాడి రామరాజు నేత కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి, లోడె శ్రీనివాస్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ.... మంగపేట మండల సమస్యలపై చర్చించడం, రాబోవు స్థానిక ఎలక్షన్స్ లో అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు చీకట్ల యాకస్వామి, దిద్ది రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు చల్లా రాంకీ, ఇందారపు ప్రతాప్, కార్యదర్శులు రాముగాని నరేందర్, బొల్లికొండ సాంబయ్య, మాజీ మండల అధ్యక్షులు యర్రంగాని వీరన్ కుమార్, సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, జానకిరావ్ రావుల, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు సుధాకర్ పోదెం, యువమోర్చా మండల అధ్యక్షులు గుండు రాజేష్, జిల్లా యువమోర్చ కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ చారి, జిల్లా యువమోర్చ ప్రచార కార్యదర్శి ఈర్ల మధు, సోషల్ మీడియా ఇంచార్జి నవీన్, మచ్చ నవీన్, చిన్నపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## రూ.2,91,159 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

జాతీయ తలసరి ఆదాయం రూ.1,83,236. దీనితో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,64,063 ఎక్కువ. అదే సమయంలో ఇదే తలసరి ఆదాయంలో జిల్లాల మధ్య తీవ్రమైన అంతరం ఉంది. రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ.9,46,862 కాగా, వికారాబాద్ జిల్లాలో అదే తలసరి ఆదాయం రూ.1,80,241గా ఉంది. దీన్నిబట్టి జిల్లాల మధ్య ఆదాయంలో అంతరాలు ఉన్నట్టు తెలుస్తుందనీ, తమ ప్రభుత్వం ఆ అంతరాలను తగ్గించే ప్రయత్నం చేస్తుందని ఆర్థిక మంత్రి చెప్పుకొచ్చారు.

### రుణమాఫీ

రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ఒకే విడతలో తీర్చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని ఆర్థికమంత్రి చెప్పారు. దానిలో భాగంగా 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు ఉన్న రైతు రుణాలన్నింటికీ రుణమాఫీ వర్తింపచేశామన్నారు. దీనికోసం రూ.31వేల కోట్లు అవసరం కాగా, వాటిని పూర్తిస్థాయిలో సమీకరించుకుంటున్నామని చెప్పారు. ఈ నెల 18న రూ.లక్షలోపు రుణం ఉన్న 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. త్వరలో మిగిలిన రైతులకూ రుణమాఫీ వర్తింపచేస్తామని చెప్పారు. రైతు భరోసా, రైతు కూలీల సంక్షేమం, పంట బీమా, వరిపంటకు బోనస్, రైతు నేస్తం, వంటి పథకాల అమలు కోసం వ్యవసాయశాఖకు అత్యధికంగా రూ.72,659 కోట్లు బడ్జెట్లో కేటాయించినట్టు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066